వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 215 మంగళవారం | 27 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5

## వరంగల్ బరిలో.. పెరుమాండ్లనే

- కాంగ్రెస్ షార్ట్ లిస్టులో రామకృష్ణ
- పేదల మనిషిగా సుపరిచితుడు
- ప్రజల కోసం పరితపించే నాయకుడిగా గుర్తింపు
- పార్లమెంట్ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తున్న డాక్టర్
- టికెట్ ఖరారైనట్లేనని వినికిడి..



7లో





# బీఆర్ఎస్ ఎదురు దాడి

- 1న చలో మేడిగడ్డకు పిలుపు
- కాళేశ్వరంపై రేవంత్ కుట్రలు బహిర్గతం చేస్తాం
- కాంగ్రెస్ నేతల ప్లాన్‌ను తిప్పి కొట్టే ప్రయత్నం
- మరమ్మత్తులు చేయాలంటూ వాదన
- విమర్శలతో కాలయాపన సరికాదంటూ సూచన
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అంత్యంత అవినీతి ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడితో బీఆర్ఎస్ పార్టీ ఉక్కిరిబిక్కిరైంది. దీంతో ఇప్పటి వరకు సెల్ఫ్ డిఫెన్స్‌లో పడ్డ బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ఎదురుదాడికి సిద్ధమైంది. ఏకంగా కాళేశ్వరంపై సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు బహిర్గతం చేస్తామంటూ కాంగ్రెస్ నేతల ప్లాన్‌ను తిప్పి కొట్టే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే మార్చి 1న చలో మేడిగడ్డకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునివ్వడంతో కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయం ఉత్కంఠ రేపుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చే కుట్ర చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమపై తప్పులు తోసే ప్రయత్నంలో భాగంగా కాళేశ్వరాన్ని తక్కువ చేసి చూపే ప్రయత్నాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. కాళేశ్వరంలో నిజానిజాలను తెలియచేసేందుకు మార్చి1న 'ఛలో మేడిగడ్డ'కు కేటీఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం మాజీమంత్రులతో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. - వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..



8లో

## త్రిపుర గవర్నర్‌ను సన్మానించిన హోమియో డాక్టర్స్

ఆరోగ్యదర్శిని పక్షపత్రిక సంచిక ఆవిష్కరణ




8లో

## స్థిరమైన ఆర్థిక విధానమే శ్రీరామరక్ష

జాతీయ సదస్సులో కేయూ వీసీ రమేష్

## మరో రెండు గ్యారెంటీల అమలు

రూ.500 లకే గ్యాస్, 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్

ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



8 లో..

# బీఆర్ఎస్ ఎదురుదాడి



**1న చలో మేడిగడ్డకు పిలుపు**

**కాళేశ్వరంపై రేవంత్ కుట్రలు బహిర్గతం చేస్తాం**

**కాంగ్రెస్ నేతల ప్లాన్‌ను తిప్పి కొట్టే ప్రయత్నం**

**మరమ్మత్తులు చేయాలంటూ వాదన**

**విమర్శలతో కాలయాపన సరికాదంటూ సూచన**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్కెచ్**

**వరంగల్ వాయిస్, వరంగల్:** కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అంత్యంత అవినీతి ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడితో బీఆర్ఎస్ పార్టీ ఉక్కిరిబిక్కిరైంది. దీంతో ఇప్పటి వరకు సెల్ఫ్ డిఫెన్స్ లో పడ్డ బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ఎదురుదాడికి సిద్ధమైంది. ఏకంగా కాళేశ్వరంపై సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు బహిర్గతం చేస్తామంటూ కాంగ్రెస్ నేతల ప్లాన్‌ను తిప్పి కొట్టే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే మార్చి 1న చలో మేడిగడ్డకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునివ్వడంతో కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయం ఉత్కంఠ రేపుతోంది.

కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చే కుట్ర చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమపై తప్పులు తోసే ప్రయత్నంలో భాగంగా కాళేశ్వరాన్ని తక్కువ చేసి చూపే ప్రయత్నాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. కాళేశ్వరంలో నిజానిజాలను తెలియచేసేందుకు మార్చి1న 'ఛలో మేడిగడ్డ'కు కేటీఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం మాజీమంత్రులతో కలసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు.



## మేడిగడ్డకు మరమ్మత్తులు చేయాలి ..

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 3 బ్యారేజీలు కొట్టుకుపోవాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. మేడిగడ్డకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అనేక ప్రాజెక్టులకు ఇలాంటి దుస్థితి వచ్చిందని కొన్ని రుజువులు చూపారు. కాళేశ్వరం ప్రాజెక్టుల వల్లే పాతాళ గంగ పైకి వచ్చిందని, భూగర్భ జలమట్టం పెరిగిందన్నారు. తెలంగాణలో ఎత్తిపోతలకు తప్ప మరోమార్గం లేదని అన్నారు. ఇందుకోసం ఎంత డబ్బయినా ఖర్చుచేసి నీరు వాడుకోవాల్సిందే అన్నారు. ప్రజల అవసరాల ముందు డబ్బు ఖర్చు లెక్క కాదన్నారు. అయితే ఈ వాస్తవాలను వక్రీకరించి కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

## నీరు కావాలంటే ఎత్తి పోయాల్సిందే..

తెలంగాణకు నీరు కావాలంటే ఎత్తి పోయాల్సిందేనని కేటీఆర్ చెప్పారు. తెలంగాణ రాష్ట్ర భౌగోళిక పరిస్థితి అలా ఉందని, మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. ఇంజినీర్స్ చెప్పారు కాబట్టే ఎత్తి పోతలకు డిజైన్ చేశామని కేటీఆర్ వివరించారు. ఖర్చులు లాభాల లెక్కలు వేస్తే హాస్పిటల్స్, ఐఐటీలు కట్టోద్దని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. నీళ్లు రాకుండానే తెలంగాణ భూముల ధరలు పెరిగాయా? అని ప్రశ్నించారు. అసలు పనిని తాము చేశామని.. మిగిలిపోయిన కొసరు పని చేయకుండా తమను బద్నాం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.

## ప్రభుత్వం కుట్రలు చేస్తోంది..

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించిన కేటీఆర్.. మార్చ్ 1వ తేదీన 'చలో మేడిగడ్డ' కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆ రోజున ఉదయం 8 గంటలకు 200 మందితో మేడిగడ్డకు వెళ్తామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా ముఖ్య నేతలందరితో కలిసి దశల వారీగా కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శిస్తామని చెప్పారు. 'చలో మేడిగడ్డ' కార్యక్రమానికి కాంగ్రెస్ వాళ్లు వస్తానంటే వాళ్లను కూడా తీసుకెళ్తామన్నారు. అన్ని వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని కేటీఆర్ తెలిపారు.

## గతంలో ఇలాంటి ఘటనలు..

దురదృష్టవశాత్తు రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని.. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని కేటీఆర్ పేర్కొన్నారు. బెంగాల్‌లో ఫరక్కా బ్యారేజ్ కూలిందని గుర్తు చేశారు. తెలంగాణలో కడెం ప్రాజెక్టు, సింగూరు, మూసి గేట్లు కొట్టుకుపోయాయని, గుండ్లవాగు ప్రాజెక్ట్ సైతం కొట్టుకు పోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. గుజరాత్‌లో మచ్చు ప్రాజెక్ట్ కూలిపోతే 2వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో మూడు పియర్స్ కుంగితే సరి చేయొచ్చనని కేటీఆర్ చెప్పారు. మేడిగడ్డలో కాపర్ డ్యామ్ కట్టి రీపేర్ చేయొచ్చన్నారు.

## విచారణ చేయండి..

మేడిగడ్డపై విచారణ చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ పునరుద్ఘాటించారు. తమ విరీద ఉన్న కోపాన్ని రైతులపై చూపొద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. చిన్న ప్రమాదాన్ని భూతద్దంలో చూపి పొలిటికల్ మైలేజి పొందే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ పేరుతో ఇచ్చిన బిల్డప్ చాలు అని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ చురకలంటించారు. ముందు చేయాల్సిన పని చేయండని ప్రభుత్వ పెద్దలకు హితవు చెప్పారు.

## కాగ్ రిపోర్ట్ భగవద్గీత, కురాన్, బైబిల్ కాదు..

కాగ్ రిపోర్ట్ భగవద్గీత కురాన్, బైబిల్ కాదని గత కాంగ్రెస్ పాలకులే చెప్పారని పేర్కొన్నారు. చలో మేడిగడ్డ' కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రావడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమానికి అవసరమైతే అనుమతి తీసుకుంటామని చెప్పారు. తెలంగాణ భవన్ నుంచి బస్సుల్లో కాళేశ్వరం వెళ్లి.. దశలవారీగా అన్ని చోట్లకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా కాళేశ్వరం ప్రాజెక్ట్ సమగ్ర స్వరూపాన్ని తెలంగాణ ప్రజలతో పాటు ఆరోపణలు చేస్తున్న అధికార కాంగ్రెస్ నేతలకు చూపిస్తా మని స్పష్టం చేశారు.

## ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తాం..

దశల వారీగా ప్రాజెక్టును సందర్శించి.. ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామన్నారు. అధికార కాంగ్రెస్ మేడిగడ్డపై చేస్తున్న కుట్రను ఎండగడతామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ హయాంలో కడెం ప్రాజెక్టు, గుండ్ల వాగు, మూసీ ప్రాజెక్ట్, సింగూర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ వంటి అనేక ప్రాజెక్టుల్లో సమస్యలు వచ్చాయి. పాడ్కైన బ్యారేజీలు మరమ్మతుకు ఇంజినీరింగ్ పరిష్కారాలు ఉన్నాయి. ఓ కాపర్ డ్యాం నిర్మాణం చేసి ఆ 3 పిల్లర్లకు వెంటనే మరమ్మతులు నిర్వహించవచ్చు. మరమ్మతులు ఒకవైపు నిర్వహిస్తూనే.. అందుకు బాధ్యుల్కైన వారిపైన చర్యలు తీసుకోవాలని శాసనసభలోనే మేం చెప్పాం. రాజకీయ వైరుధ్యాలు ఎన్ని ఉన్నా రైతు ప్రయోజనాలే అందరికీ ముఖ్యంగా ఉండాలి. కాపర్ డ్యాం నిర్మాణం చేసి వెంటనే మేడిగడ్డకు మరమ్మతులు నిర్వహించండి.' అని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న వర్షాకాలంలో వచ్చే వరదతో 3 బ్యారేజీలను కొట్టుకుపోయే విధంగా కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా నేతలు డ్రామాలు ఆపి పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు.

## కామధేనువు కాళేశ్వరం ప్రాజెక్టు..

కాళేశ్వరం అంటే ఒక మేడిగడ్డ మాత్రమే కాదని.. 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్ లు, 203 కిలోవిరీటర్ల సొరంగాలు, 1,531 కిలో మీటర్ల మేర కాలువలు, 98 కిలో మీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీళ్ల ఎత్తిపోత, 240 టీఎంసీల వినియోగం.. ఇలా అన్నింటి సమహారమే కాళేశ్వరం అని కేటీఆర్ వివరించారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ మాత్రమే అన్నట్లు ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అందుకే కాళేశ్వరంలో పొంగిపొర్లుతున్న నీళ్లను ప్రజలకు చూపిస్తాం. మేడిగడ్డకు కూడా మా పార్టీ ప్రతినిధి బృందం వెళ్తుంది. 40 లక్షల ఎకరాలకు నీరు అందించే కామధేనువు కాళేశ్వరం ప్రాజెక్టు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో కేసులు వేసి ప్రాజెక్టు కట్టకుండా అడ్డంకులు సృష్టించింది. ఈ ప్రాజెక్టు పూర్ఖైతే కేసీఆర్ కి పేరు వస్తుందని దుర్మార్గంగా వ్యవహరించింది. కాంగ్రెస్ కుట్రలకు దాటుకుని 400 పైగా అనుమతులు సాధించాం.' అని పేర్కొన్నారు. ఆకలికేకల తెలంగాణ అన్నం గిన్నెగా మారిందని... దేశానికి అన్నపూర్ణగా రూపొందుకుందని అన్నారు. 'రైతులు 3 కోట్ల టన్నుల ధాన్యం పండించారు. ఎకరం రూ.3 లక్షలు ఉన్నది ఈ రోజు రూ.30 లక్షల్కైంది. ఇవన్నీ కాళేశ్వరం ద్వారా అందిన ప్రతి ఫలాలు కాదా అని ప్రశ్నించారు.



# తెలంగాణలో నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు అధికారులు**

**నిముషం నిబంధన ఖచ్చితంగా అమలు**

**సెంటర్ల వద్ద 144 సెక్షన్**

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** నేటి నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు బోర్డు అధికారులు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. నిముషం నిబంధన ఖచ్చితంగా అమలు చేస్తారు. మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇంటర్ బోర్డు ఇప్పటికే అందుబాటులో ఉంచిన సంగతి తెలిసిందే. వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ఆయా తేదీల్లో ప్రతిరోజు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,521 సెంటర్లను అధికారులు ఏర్పాటుచేశారు. వీటిలో 880 సెంటర్లను ప్రైవేట్ కాలేజీల్లో, 407 సెంటర్లను ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో, మరో 234 సెంటర్లను గురుకులాల్లో ఏర్పాటు చేశారు. ఇక పరీక్షల కోసం 27,900 మంది ఇన్విజిలేటర్లు,విధులు నిర్వర్తించనున్నట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. అన్ని జిల్లాల్లోనూ అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, సిబ్బందిని పరీక్షల విధుల్లోకి తీసుకొంటున్నట్టు వివరించారు. కలెక్టర్లు, పోలీసు అధికారులు పరీక్షాకేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. చీఫ్ సూపరింటెండెంట్లు-1,521 మంది, ఫ్లయింగ్ స్కాడ్-75 మంది, సిట్టింగ్ స్కాడ్ - 200 మంది విధులు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 9,80,978 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 4,78,718 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా.. ద్వితీయ సంవత్సరం నుంచి 5,02,260 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. సెకండియర్ పరీక్షలకు హాజరయ్యే వారిలో 58,071 మంది ప్రైవేట్ విద్యార్థులున్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్య మైనా అనుమతించబోమని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలని ఇంటర్ బోర్డ్ కార్యదర్శి శృతి ఓజా సూచించారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. సెల్‌ఫోన్లపై కఠిన ఆంక్షలు విధించారు. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్‌ను ప్రోత్సహించిన యాజమాన్యాలపై సెక్షన్ 25 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది.

## వాణి విద్యానికేతన్‌లో సైన్స్ ఫెయిర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 32వ డివిజన్ లోని వాణి విద్యానికేతన్ స్కూల్‌లో మంగళవారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ పల్లం పద్మా రవి హాజరై సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లం పద్మా రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరిట విద్యార్థులకు సైన్స్ ను చెప్పకుండా మూఢవిశ్వాసాలను పెంపొందించేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సామల సుధాకర్, స్వరూప, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## నిస్వార్థ సేవకులే ఎన్జీవో నిర్వాహకులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నిస్వార్థ సేవకులే ఎన్జీవో నిర్వాహకులని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. వరల్డ్ ఎన్జీవోస్ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ"ప్రార్థించే పెదవుల కన్నా... సాయం చేసే చేతులు మిన్న"అన్న మదర్ థెరిస్సా స్ఫూర్తితో సమాజ మార్పు కోసం, సమాజ హితం కోసం, నిస్వార్థంగా ఎన్జీవోస్ పనిచేస్తున్నాయని తెలిపారు. వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను సహృదయంతో ప్రోత్సహిస్తున్న అధికారులకు, అనధికారులకు, ఆర్థికంగా చేయూతనందిస్తున్న దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు రాగి జావ తాగడానికి స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. అమెరికాలో డాటా సైంటిస్ట్ గా పని చేస్తున్న తాదూరి మిథున్ జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి భావన మంగళవారం పాఠశాలలో చదువుతున్న 84 మంది విద్యార్థులకు రాగి జావ తాగడానికి స్టీల్ గ్లాసులు అందజేశారు. అనంతరం భావన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి మిథున్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దంపతులకు ఉపాధ్యాయుల, విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా వలంటీర్ జ్యోతి, ఐఆర్పీ రమేష్, అంగన్వాడి టీచర్ సంధ్య, భీముడు లక్ష్మి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 59, 60వ డివిజన్ నుంచి పలువురు యువకులు నేడు హనుమకొండ విశాల్ భవన్ లో జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డి నేటర్ కేతిడి దీపక్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో టి.కార్తీక్ రెడ్డి, టి. మానికంట, వి అరుణ్ రావు, ఏ. సుమిత్ రెడ్డి, అభినయ్ రెడ్డి, సుందీప్ వర్మ, శ్రీ రామ్ రెడ్డి, పి.రేవంత్ రెడ్డి, జె. కరణ్, బి.సందీప్, ఏం.రంజిత్, బి.కార్తీక్, సచిన్, మొహమ్మద్ ఖలీల్, మొహమ్మద్ ఫహాద్, మొహమ్మద్ ప్రవీణ్, అఫ్జల్ మియా, శశి, ఎస్.కే. ఫయాం, సయ్యద్ మునవ్వర్, అక్రం, నవీన్, సాబాజ్, సాయిరాం తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమన్నారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనకోసం మన ముఖ్యమంత్రి తీసుకువచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలకు ఎంతో దగ్గర చేశాయని, ప్రజల్లోకి ఈ పథకాలు చొచ్చుకు పోయాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలకు ఆకర్షితులై నేడు యువత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఎలాగైతే మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకు వచ్చామో అలాగే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అందరు కలిసి కట్టుగా పని చేసి భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేసుకోవాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రవి కిరణ్, అనుకోటి పున్నం చందర్, బొజ్జ సమ్మయ్య యాదవ్ మొహమ్మద్ అంకుష్, దేవన విష్ణువర్ధన్ రెడ్డి, సిరబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొంగర జగన్‌కు పలువురి శుభాకాంక్షలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కొంగర జగన్ ను దళిత బహుజన ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నేతరౌతు రమేష్ మంగళవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రౌతు రమేష్ మాట్లాడుతూ దళితుల విద్యాభివృద్ధిలో, దళిత విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంలో ఎస్సీ స్టడీ సర్కిల్ అత్యంత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఉద్యోగాలు కోసం ప్రిపేర్ అవుతున్న వారికి ప్రత్యేక శిక్షణ ఇప్పించి వారు కాంపిటీటివ్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా తీర్చిదిద్దుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రౌతు రమేష్ తో పాటు తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు రవి కూడా కొంగర జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్ఐ విజయ్‌కుమార్‌కు సత్కారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఈ నెల 12న నుంచి 16 వరకు నిర్వహించిన 12వ ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో సైటిఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఫోటోగ్రఫీ విభాగంలో స్వర్ణపతకాన్ని సాధించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఎస్ఐ విజయ్‌కుమార్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పతకాన్ని గెలిచిన ఎస్.ఐ విజయ్‌కుమార్‌కు ముందుగా అభినందనలు తెలియజేస్తూ, ఇలాంటి పోలీస్ డ్యూటీ మీట్ల ద్వారా పోలీస్ అధికారులు పోలీస్ విధుల్లో మరింత రాణించేందుకు దోహదపడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# బీజేపీ విజయ సంకల్ప సభ సన్నాహక సమావేశం

### హాజరైన వరంగల్ తూర్పు నియోజకవర్గం నాయకులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మార్చి 1న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరిగే విజయసంకల్ప యాత్ర గురించి తూర్పు నియోజకవర్గ యాత్ర ప్రముఖ్ మార్తిన్ లూథర్ అధ్యక్షతన నిర్వహించిన విజయ సంకల్ప సభ సన్నాహక సమావేశంలో వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం విజయవంతం చేయడానికి నియోజకవర్గం జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, సినియరు నాయకులతో విస్తృతంగా చర్చించి గంట రవికుమార్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారి డా.మురళీధర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, మాజీ మేయర్ డా.రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ్, సిద్ధం నరేష్, కృష్ణ కిషోర్, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, గాడిపెల్లి రాజేశ్వరరావు , అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, అధికార ప్రతినిధి తాబేటి వెంకట్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసి రాజు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందిమళ్ల మహేష్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు భరత్ వీర్, బీజేపీ నాయకులు సముద్రాల పరమేశ్వర్, వన్నాల వెంకటరమణ, పలు మోర్చా నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా పదాదికారులు, సీనియర్ నాయకులు, బీజేపీ డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల పకడ్బందీ నిర్వహణకు చర్యలు

## కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మార్చిలో జరగనున్నపదో తరగతి వార్షిక పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మార్చిలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఎక్కడ కూడా ఏ పొరపాటు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. సమస్యాత్మక పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ భద్రతను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద అత్యంత జాగ్రత్త వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఇతర అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల సమయంలో నియమ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏసీజీఇ చలపతిరావు, జిల్లాలోని వివిధ మండలాల ఎంఈఓలు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ మార్త రమేష్‌కు ఎక్సలెన్సీ అవార్డు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అతిథి జాతీయ మాసపత్రిక దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రవీంద్రభారతిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా వివిధ రంగాలలో విశేషమైన సేవలు అందిస్తున్న వారికి ప్రత్యేకంగా ఎక్సలెన్సీ అవార్డులు అందజేశారు. వైద్యరంగంలో విశేషమైన సేవలందిస్తున్న నిమ్స్ లైజన్ ఆఫీసర్, ఆహా అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మార్త రమేష్ కు ముఖ్యఅతిథి,తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ఎక్సలెన్సీ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, అతిథులు డాక్టర్ రమేష్ సేవలను కొనియాడుతూ వృత్తిని సేవగా భావిస్తూ, అంకిత భావంతో పనిచేస్తూ, అహర్నిశలు పేదల బాగుకొరకు పరితపిస్తారని, వారు ఎంతో మందికి స్ఫూర్తి దాయకమన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ఎంతో మంది ఉద్యమ కారులను కంటి రెప్పలా కాపాడాడని, నిమ్స్ ఆస్పత్రికి వచ్చే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా వెళ్లే వరకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మార్త రమేష్ మాట్లాడుతూ ఈ అవార్డు నాకు ఇచ్చి నా భాద్యతను మరింత పెంచిన అతిథి జాతీయ మాస పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా తను ఏ పని చేసినా ప్రోత్సహించే సహచర నిమ్స్ వైద్య విజ్ఞాన సంస్థ సిబ్బందికి, తెలంగాణ ఉద్యోగుల సంఘం నాయకులకు, ఆహ కమిటీ నాయకులకు రుణపడి ఉంటానని, ఈ అవార్డు సమిష్టి కృషికి లభించిన గుర్తింపు అని అన్నారు.

## మీడియా అకాడెమీ చైర్మన్‌ను కలిసిన సీనియర్ జర్నలిస్ట్ క్రాంతి కుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నూతనంగా ఎంపికైన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డికి సీనియర్ జర్నలిస్ట్ క్రాంతి కుమార్, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ తొలి చైర్మన్ బీ.ఎస్ రాములు, కరెంట్ గంగ రెడ్డి, కాంగ్రెస్ యూత్ లీడర్ కొండా పరశు రాం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డితో పుస్తక ఆవిష్కరణ చేయడం జరిగింది. అలాగే జర్నలిస్ట్ సమస్యలు, వారి అభివృద్ధి కోసం పలు అంశాలు చర్చించారు. జర్నలిస్టులకు సంబంధించిన అక్రెడేషన్ సమస్యలను, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మీడియా మిత్రుల అందరికీ న్యాయం చేస్తామంటూ వారు హామీ ఇచ్చారు. అలాగే జర్నలిస్ట్ లపై జరిగే దాడులపై ప్రెస్ అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ జర్నలిస్ట్ పై దాడులు చేస్తే సహించేది లేదని, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు హామీ ఇచ్చారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జర్నలిస్టులకు, మీడియా మిత్రులందరికీ అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు క్రాంతి కుమార్ చర్చించిన పలు అంశాలపై తెలంగాణ మీడియా అకాడెమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) డైరీ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యాం ఆధ్వర్యంలో నూతన టీయుడబ్ల్యూజే ( ఐజేయూ) డైరీని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల నూతనంగా భూపాలపల్లి జిల్లా డీపీఆర్ఓగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ కు ఐజేయూ సంఘం ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ సమ్మయ్య గౌడ్, శనిగరం లక్ష్మణ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సాంబయ్య, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్,రజినీకాంత్, సంతోష్, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాము, మల్లయ్య, రమేష్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు. జిల్లాలో వివిధ పత్రికల్లో ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని , జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పది గుంటల ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఐజేయూ నాయకులు కోరగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సానుకూలంగా స్పందించారని ఐజేయూ నాయకులకు తెలిపారు.

## సీపీని కలిసిన ట్రాఫిక్ ఏసీపీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ మంగళవారం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## బియ్యాల జనార్దన్ రావుకు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్వర్యంలో ఆదివాసుల ఆత్మబంధువు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆచార్య బియ్యాల జనార్దన్ రావు 22వ వర్ధంతి సందర్భంగా కేయూ జంక్షన్ లో నివాళులు అర్పించారు. ప్రొఫెసర్ జనన్న మాటే తెలంగాణ బాటై తెచ్చుకున్న రాష్ట్రంలో ఆయన ఆశలు ఇంకా మిగిలే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు డాక్టర్ రాజన్న, డాక్టర్ వంగాల సుధాకర్, తాళ్లపల్లి నరేష్, లంక రాజగోపాల్, మాదాసి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శీనివాస్ రెడ్డిని కలిసిన సిబ్బంది..



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా నియమితులైన సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ రెడ్డిని మీడియా అకాడమీ అధికారులు సిబ్బంది నేడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో అకాడమీ చేయవలసిన కార్యక్రమాల గురించి నిశితంగా చర్చించారు. చర్చలో మీడియా అకాడమీ సెక్రటరీ నాగులపల్లి వెంకటేశ్వరరావు, మేనేజర్ వెంకటేశం, అకౌంట్స్ అధికారి పూర్ణచంద్రరావు, లైబ్రరీ వనజ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## సహృదయులు మల్లారెడ్డి దంపతులు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ పుప్పాలగుట్ట బ్యాంక్ కాలనీ చెందిన మల్లారెడ్డి దంపతులు రంగశాయిపేటలోని ఎలగందుల అనాథ ఆశ్రమంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. మల్లారెడ్డి– మంజుల దంపతుల కూతురు మన్విత – రాహుల్‌కు వివాహమైన సందర్భంగా అనాథశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తన కూతురు– అల్లుడికి అందరి ఆశీస్సులు ఉండాలనే ఉద్దేశంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్టు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేస్తామని తెలిపారు. అనంతరం ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాలకొండ శ్రీధర్‌రావు దంపతులు, భిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 1న మెగా రక్తదాన శిబిరం

**వరంగల్ వాయిస్, గోదావరిఖని :** గోదావరిఖని ఎల్. బీ నగర్ లో తలసేమియా చిన్నారుల సహాయార్థం పరికిపండ్ల నరహరి ఐఏఎస్ జన్మదినం సందర్భంగా మార్చి 1న మెగా రక్తదాన శబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. తలసేమియా చిన్నారులకు ప్రతీ 15రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సి ఉంటుంది, పిల్లలు పుట్టిన రోజు నుంచి వారి జీవితం కాలం ప్రతి 15 రోజులకు ఒకసారి వారి కి రక్తం ఎక్కిస్తేనే వాళ్ళు జీవినం కొనసాగిస్తారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో వేల మంది పిల్లలు ఈ వ్యాధి బారిన పడి చిత్ర హింస అనుభవిస్తున్నారు. వారి కుటుంబలు చాలా నిరుపేదలు, అమాయకులు పిల్లలతో హాస్పిటల్ ల చుట్టూ తిరుగుతూ వీరి విలువైన జీవితాలు కొల్పోతున్నారు. వారికీ మన రక్తం ఇచ్చి, ఇప్పించి అయిన వారు పడుతున్న బాధలో మనవంతు సహాయం చేయాలని నరహరి పది సంవత్సరాల నుంచి ఈ రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే దేశం కోసం పని చేసిన రిటైర్డ్ ఆర్మీ సైనికులకు ఘనంగా సన్మానించడం జరుగుతుందని తెలిపారు.

## రైతులకు స్వదేశీ అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, పరకాల :** నడికూడ మండల కేంద్రంలో గ్రామపంచాయతీలో రైతులకు స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంపై ప్రదర్శనను ఇస్తున్నామని ఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థినిలు తెలిపారు. వారు మాట్లాడుతూ స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంలో అంటే వేప ఆకు సారం, కొబ్బరి వెన్న పాలు, కొత్తిమీర గింజల సారం, వెల్లుల్లి మిరప సారం, బొప్పాయి ఆకు సారం మొదలైనవి తెగులు నియంత్రణ కోసం దేశీయ సాంకేతిక పరిజ్ఞానం అనేక ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. వేప సహజ క్రిమిసంహారక గుణాన్ని కలిగి ఉంటుందని కొబ్బరి, వెన్న, పాలు, మొక్కల పెరుగుదలను ప్రోత్సహించే సైటోకినిన్ హార్మోన్లను ప్రేరేపిస్తుందన్నారు. కొత్తిమీర గింజల సారం క్రిమిసంహారక గుణాన్ని కలిగి ఉంటుంది. బొప్పాయి ఆకు సారం తెగుళ్లను తరిమికొట్టే నాణ్యత కోసం ఉపయోగిస్తారు. ఈ పద్ధతులు సహజమైన పర్యావరణ అనుకూలమైన స్థిరమైనవి, మొక్కల ఆరోగ్యం, పర్యావరణం రెండింటికీ సంభావ్య ప్రయోజనాలతో రసాయన పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా తరచుగా ఖర్చుతో కూడుకున్నవని తెగుళ్లను నియత్రించడానికి పాత రోజుల్లో అనుసరించే ఫాలో దే ఓల్డెన్ టెక్నాలజీని వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ విద్యార్థినీలు శ్రీలత, భవాని, శరణ్య, గాయత్రి, జోష్న, సింధు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మరిపెడ మండలంలోని గాలవారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భర్తాపురం మురళీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే మంచి లక్ష్యాలు ఏర్పరచుకొని వాటిని సాధించేవరకు కృషి, పట్టుదలతో చదవాలని అన్నారు. స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడిగా ఎల్లబొయిన కృషిక్, ఉపాధ్యాయులుగా మాధురి, చరణ్య, మౌనిక, త్రివేణి, వర్షిత్, వర్షిత, శ్రావ్య, కావ్య, వరూధిని, సాత్విక, హారిక, ఐశ్వర్య, మధు మనోజ్ తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ వెంకన్న, ఫైజుద్దీన్, బాలు, లింగాల మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## తొర్రూరులో..



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ప్రాథమిక పాఠశాల హరిపిరాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడిగా కాసర్ల అభిషేక్ 5వ తరగతి, మండల విద్యాశాఖ అధికారిగా మేకల బిందుప్రియ, 4వ తరగతి, జిల్లా విద్యాశాఖ అధికారిగా దాసరోజు లేహిత 5వ తరగతి తమ బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విలాసాగరపు అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, నిబద్ధత, పట్టుదలతో అన్ని కార్యక్రమాలలో పాల్గొని ఉన్నతులుగా ఎదగాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తోట రమేష్, భోగనవత, బూర్గుల యాకమధు, మసురం భాగ్యలక్ష్మి, మేడి లలిత, అనుమాండ్ల గౌతమి, కొనతం భద్రకాళి పాల్గొన్నారు.

## ఎంపీడీవోను కలిసిన ఎంపీటీసీలు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** శాయంపేట ఎంపీడీవోగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఫణీచంద్రను మంగళవారం ఎంపీటీసీలు మర్యాదపూర్వకంగా కలిసి చేనేత వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బాసాని చంద్రప్రకాష్, మేకల శ్రీనివాస్, అజ్మీర ఉమా రఘుసింగ్, ఎంపీఓ రంజిత్ కుమార్ పాల్గొన్నారు. శాయంపేట సర్కిల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన పి.రంజిత్ రావును శాయంపేట ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

# పార్లమెంటు ఎన్నికల్లో మోడీని గద్దె దించాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సీపీఐ వరంగల్ మండల జిల్లా సమితి సమావేశం గుండె బద్రి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు దేశ సంపదను దోచి పెడుతూ రైతులను, కార్మికుల సంక్షేమాన్ని విస్మరించందన్నారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకు వచ్చిన మూడు చట్టాలను ఉపసంహరించుకోవాలని దేశ రాజధాని డిల్లీలో రైతులు చేపట్టిన చారిత్రాత్మక పోరాటం ఫలితంగా కేంద్రం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని, వ్యవసాయ, సహకార రంగాలను కార్పొరేట్ శక్తులకే అప్పగించేందుకు నిర్ణయించిందని అన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం లేదని, కౌలు రైతుల రక్షణకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కార్మిక చట్టాలను మార్చారని, చివరకు వామపక్షాల ఒత్తిడి వల్ల వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులను తగ్గించి ఈజీఎస్ ను కూడా నీరు గార్చే ప్రభుత్వం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలపై పెను భారం మోపే విధంగా నిత్యావసర వస్తువుల ధరలను భారీగా పెంచి కార్పొరేట్లకు, పెట్టుబడి దారులకు లక్షల కోట్ల రాయితీలు కల్పించారన్నారు. ఇలాంటి ప్రజా, రైతుల, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడిన మోడీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్, పంజాల రమేష్, మియా, మండల కార్యదర్శి బుస్సా రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, జన్ను రవి, సంద్ర కుమార్, ల్యాదెళ్ల శరత్, పరికిరాల రమేష్ , రాయల స్వప్న వెంకన్న, అంజత్, , తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మాటిస్తే తప్పదు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమవుతున్న గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలు ఎంతో సంతోషకరమైన కార్యక్రమాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాటిస్తే తప్పదని, ఎన్నికల్లో సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే విధంగా మా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు అనిల్ రావు, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, సీనియర్ నాయకులు రాఘవులు, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నరుకుడు రవీందర్, మండల అధ్యక్షుడు దారం పూర్ణచందర్, సీనియర్ నాయకులు మాధవరావు, గోపనపల్లి దేవస్థానం డైరెక్టర్ బోట్ల వీరస్వామి, జంగా సాంబయ్య, మార్ కొండయ్య, సతీష్ రావు, చింతకుంట్ల మల్లికార్జున్, ఎస్టీ సెల్ భాస్కర్ నాయక్, బోట్ల వెంకటేశ్వర్లు, కనకరాజు సాయి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతు రక్షణ సమితి మండల కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, శాయంపేట :** తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికేల కిషన్ రావు ఆదేశాల మేరకు శాయంపేట మండల తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షునిగా హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన అసాల బాపూరావుని మండల ప్రధాన కార్యదర్శిగా గోవిందాపురం గ్రామానికి చెందిన ఐరబోయిన తిరుపతి ముదిరాజ్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నియమాకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావుకు జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రైతులకు అందుబాటులో ఉండి రైతు సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు రక్షణ సమితి నాయకులు చౌళ్ల రామారావు, సురావు బాపూరావు, హింగే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఏజీపీగా కట్టా రాధా సందీప్తి రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సుబేదారికి చెందిన కట్టా రాధా సందీప్తి రెడ్డి హైకోర్టు ఏజీపీగా నియమితులయ్యారు. ఈ పదవిలో ఆమె మూడు సంవత్సరాల పాటు ఉంటారు. ఈ మేరకు జీవో విడుదలైంది. బీటెక్, ఎల్ఎల్ బీ, పీజీడీసీఎల్ అండ్ ఐపీఆర్ లో డిప్లొమో రాధా చదవడంతో పాటు కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్ఎం క్రిమినల్ లాలో ఆమె బంగారు పతకం సాధించారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆర్థిక అక్షరాస్యత వారం 2024లో భాగంగా కలెక్టరేట్ వద్ద 2కే రన్ ను కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టరేట్ కార్యాలయం నుంచి 2కే రన్ బండారుపల్లి గిరిజన భవన్ వరకు అక్కడి నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి మార్చి 2 వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ డీఎం రాజ్ కుమార్, డీఆర్ డీఓ శ్రీనివాస్, స్థానిక యువత బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో మునిగే నావ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు

### బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ రాష్ట్రంలో ఒక మునిగే నావ లాంటివని, అందులో ఎవరెక్కిన మునిగిపోక తప్పదని బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్ జోష్యం చెప్పారు. తదనంతరం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి రాలేని కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే ఆ ఓటు వృధా అవుతుందని అర్థం చేసుకోవాలని ఓటర్ మహాశయులకు, ప్రజలకు, మేధావులను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ శాసనసభ ఎన్నికల వేళ బీజేపీ–బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రతి మీటింగులో అనడం మూలంగా ప్రజలలో తప్పుడు సంకేతం పోయి బీజేపీకి తెలంగాణలో నష్టం జరిగిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఎంపీ ఎన్నికల ముందు నెరవేర్చాలని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకున్నన్ని ఎంపీ సీట్లు రాకపోతే ఆరు గ్యారెంటీలు అమలు చేయరని కాడి ఎత్తేయడం ఖాయమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ భారీగా సీట్లను గెలుచుకొని నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వడం ఖాయమని అన్నారు.

# రామ రాజ్య స్థాపనకు కృషి చేస్తున్న మోడీ

## బీజేపీ విజయ సంకల్పయాత్రను జయప్రదం చేయండి



**వరంగల్ వాయిస్, పరకాల :** బీజేపీ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరారు. మంగళవారం పరకాల పట్టణంలో బీజేపీ పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రపంచంలో భారతదేశం ఒక అగ్ర భాగాన నిలబడాలంటే దేశ ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమన్నారు. విజయ సంకల్ప యాత్ర భద్రాది కొత్తగూడెం రామాలయం నుంచి వరంగల్ భద్రకాళి టెంపుల్ వరకు జరుగుతుందని, ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పరకాల పట్టణంలో ఈనెల 29 సాయంత్రం కార్నర్ సమావేశం ఉంటుందని ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవట్లేదని, తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలను గెలుపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో రామరాజ్య స్థాపన మోడీతోనే సాధ్యమైతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కపట నాటకాలు ప్రజలకు తెలుసు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ రావు, దేవునూరి మెగనాథ్, మంద ఐలయ్య, అసెంబ్లీ కన్వీనర్ ములుక ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, కార్యదర్శి ఎర్రం రామన్న, ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణాచారి, రూరల్ అధ్యక్షులు పుట్ట రవీందర్, ఆకుల రాంబాబు, దండు సురేష్, పాలకుర్తి తిరుపతి, దామ సతీష్, మార్త రాజ భద్రయ్య, సిరంగి సతీష్, మారెడుగొండ భాస్కరా చారి, బండి రవి, కాసగాని మంతెన సంతోష్ పాల్గొన్నారు.

## సమ్మక్క పూజారి మృతిపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి



**వరంగల్ వాయిస్, మేడారం :** సమ్మక్క పూజారి సిద్దబోయిన దశరథం మృతి పట్ల రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం మేడారంలో సమ్మక్క పూజారి సిద్దబోయిన దశరథం (37) గుండెపోటుతో మృతి చెందగా వారి మృతి పట్ల మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఆర్టీఐను సద్వినియోగం చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ వరంగల్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను బాలకిషోర్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005న ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్రవంతి, కొమ్ము శ్రీకాంత్, అక్కెల్లి పవన్ కళ్యాణ్, ప్రవీణ్, సురేష్, మనోజ్, అరుణ్ కుమార్, సిలువేరు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు ఎస్సై ప్రసాద్ సస్పెన్షన్



**వరంగల్ వాయిస్, పరకాల :** హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.ప్రసాద్ పై సస్పెన్షన్ వేటు పడింది. ఆయన్ను సస్పెన్షన్ చేస్తూ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మకూరు మండలం అగ్రంపాడు గ్రామంలో జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు కొందరు జై తెలంగాణ నినాదాలు చేసినందుకు పోలీసులు తప్పుడు కేసులు బనాయించి ఆత్మకూరు, దామెర మండలాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారని, విచక్షణ రహితంగా థర్డ్ డిగ్రీ ఉపయోగించి చితకబాదిన అక్రమ కేసులు బనాయించిన పోలీస్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో పాటు ఇతర నేతలు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సీపీ అంబర్ కిషోర్ ఝా విచారణకు ఆదేశించారు. ఇదే సమయంలో బాధ్యులైన పోలీస్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న ఆత్మకూరు మండల కేంద్రంలో ఆందోళనకు బీఆర్ఎస్ పార్టీ చలో ఆత్మకూరు కార్యక్రమం నిర్వహణకు పిలుపునిచ్చింది. ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆత్మకూరు ఎస్సై ప్రసాద్ ను విధుల నుంచి సస్పెన్షన్ చేస్తూ సీపీ అంబర్ కిషోర్ ఝా తాజాగా ఉత్తర్వులు విడుదల చేశారు.

## న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** త్వరలో ప్రారంభం కానున్న న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం ప్రారంభంపై సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎన్ఐఎల్పీలో భాగంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈకార్యక్రమంలో వయోజన విద్య ప్రాజెక్ట్ ఆఫీసర్ తుమ్మ రమేష్ రెడ్డి, డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, జడ్పీ సీఈవో విద్యాలత, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాసరావు, డీపీఓ లక్ష్మీ రమాకాంత్, సంక్షేమ అధికారులు రామ్‌రెడ్డి, నిర్మల, అధికారులు పాల్గొన్నారు.

## బిట్ల వర్షిణికి ప్రథమ బహుమతి



**వరంగల్ వాయిస్, నడికూడ :** పులిగిల్ల గ్రామానికి చెందిన బిట్ల వేణుగోపాల్ నేత కుమార్తె వర్షిణి ఇండియన్ రైల్వేస్ 'అమృత్ భారత్ స్టేషన్ పథకం'లో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో ప్రథమ బహుమతి సాధించింది. సోమవారం వరంగల్ రైల్వే స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి చేతుల మీదుగా బహుమతిని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగాగ్రామంలోని పలువురు వర్షిణికి శుభాకాంక్షలు తెలియజేశారు

# విద్యార్థులు ఆకాశమే హద్దుగా ఎదగాలి

## కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ కావ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జాతీయ సాంకేతిక విద్యా సంస్థ వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మసాగర్‌లో 10వ తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యా ఉపాధి అవకాశాలపై విద్యా మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ అధ్యక్షతలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా నిట్ ప్రొఫెసర్ శాస్త్రవేత్త పులి రవికుమార్, కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ కడియం కావ్యతో పాటు పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. రవి కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు సృజనాత్మక నైపుణ్యాలను కల్గి ఉంటారు. వారు ఆసక్తి ఉన్నశాస్త్ర సాంకేతిక రంగాలను ఎంచుకోవాలని కోరారు. కృత్రిమ మేధతో అనూహ్య మార్పులు వస్తున్న కాలంలో విద్యార్థులు అప్రమత్తతో ఉండి పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలని కోరారు. పలు రకాల ఇంజినీరింగ్ కోర్సుల గురించి వివరించారు. కడియం ఫౌండేషన్ చైర్మన్ కడియం కావ్య మాట్లాడుతూ జీవశాస్త్ర రంగంలో ఉన్న పలు కోర్సులను వివరించారు. ఓపిక సహనం తోటి మానవుడి పట్ల మానవత విలువలు , నిత్య అధ్యయనం ఉన్న వారు వైద్య కోర్సులను ఎంచుకోవాలని కోరారు. ధర్మసాగర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలకు కావాల్సిన గైడెన్స్, ఆర్థిక సహకారాన్ని నిట్ పూర్వ విద్యార్థుల సంఘం , కడియం ఫౌండేషన్ ద్వారా అందిస్తామని తెలిపారు. నిట్ పూర్వ విద్యార్థుల సంఘం వరంగల్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి, శాంతి, న్యాయం, సమానత్వం వంటి విలువలను పెంచడానికి మానవీయ శాస్త్ర కోర్సులు తోడ్పడతాయన్నారు. ఈ విద్యా మేళాకు ధర్మసాగర్ వేలేరు మండలాలకు చెందిన 200 మంది 10వ తరగతి విద్యార్థులకి లక్ష రూపాయలు విలువ చేసే స్టడీ మెటీరియల్, పరీక్ష పాడ్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఆనంద కిషోర్, నాగ్, ప్రకాష్ చారి, సదానందం సురేందర్ ల బృందం విద్యార్థులు అడిగిన పలు కెరీర్ సందేహాలను నివృత్తి చేశారు. అధ్యాపకులు జ్యోతి, కరుణాకర్, అజం, మంజుల, గణేష్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామ శివారు బోడ తండాకు చెందిన గ్రానైట్ లారీ డ్రైవర్ బోడ రమేష్ (38) సోమవారం రాత్రి తిరుమల పాలెం మండల కేంద్రంలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో రమేష్ మృతి చెందారు. రమేష్ ఖమ్మం ఓ గ్రానైట్ కంపెనీలో లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నారు. పని ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో రమేష్ బైకుకు ఎదురుగా వేరే బైక్ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా ఖమ్మం హాస్పిటల్ కు తరలించగా రమేష్ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. తిరుమలయపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.



# వరంగల్ బరిలో.. పెరుమాండ్ల నే

**కాంగ్రెస్ షార్ట్ లిస్టులో రామకృష్ణ**

**పేదల మనిషిగా సుపరిచితుడు**

**ప్రజల కోసం పరితపించే నాయకుడిగా గుర్తింపు**

**పార్లమెంట్ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తున్న డాక్టర్**

**టికెట్ ఖరారైనట్లేనని వినికిడి..**


- గడ్డం కేశవమూర్తి


కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. అసెంబ్లీ ఎన్నికల విజయాన్ని కొనసాగించేందుకు పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా రాష్ట్ర పెద్దలు ఉమ్మడి వరంగల్ పై దృష్టి సారించారు. ఈ జిల్లా నుంచి అధిక సంఖ్యంలో ఎమ్మెల్యేలు గెలువడంతో ఇక్కడి రెండు పార్లమెంట్ స్థానాలను దక్కించుకోవడానికి గెలుపు గుర్రాల కోసం చూస్తోంది. ఇప్పటికే ఎంపీ ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన పీఈసీ ఆ పేర్ల నుంచి షాట్ లిస్ట్ చేసి ఢిల్లీ పెద్దలకు పంపారు. ఈ క్రమంలో వరంగల్ ఎంపీ స్థానం నుంచి టికెట్ ఆశిస్తున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పేరు పరిశీలనలోకి వచ్చింది.

## పేదల మనిషి..

కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పేదలకు అండగా ఉండే మనిషిగా అందరికీ సుపరిచితమే. ప్రతి క్షణం పార్టీ కోసం, ప్రజల కోసం అని పరితపించే వ్యక్తి ఆయన. మన గురించి నలుగురు చెప్పుకునేలా బతకాలనేది ఆయన పంథా. ప్రస్తుతం వరంగల్ లోక్ సభ స్థానం నుంచి ఆయనను బరిలో నిలిపేందుకు కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. దానికి రాష్ట్ర నాయకత్వం కూడా తనవంతు బలాన్ని ఇస్తూ ఆ దిశగా పావులు కదుపుతోంది. ప్రజాక్షేత్రానికి సుపరిచితమైన నాయకుడికి సమున్నత స్థానం కల్పిస్తే అది పార్టీకి కూడా ఎంతో మేలనే ఆలోచన చేస్తున్న అధిష్టానం త్వరలోనే తీపికబురు చెప్పబోతోందని ఆయన అభిమానులు, సామాన్య ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## కష్టాన్ని గుర్తించేది కాంగ్రెస్సే..

కాంగ్రెస్ అంటేనే కష్టాన్ని గుర్తించేది.. పని చేసే కార్యకర్తను అందలం ఎక్కించే పార్టీ. అందుకే ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సుమారు 150 సంవత్సరాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ ఇప్పటికీ అదే ఛరిష్మాను కలిగి ఉంది. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులు పడుతున్న కష్టాలు, పార్టీ కోసం వారు చేస్తున్న ప్రయత్నాలు గుర్తించి సరైన సమయంలో, సరైన స్థానం కల్పించడంలో ఆ పార్టీ అధినాయకత్వం ఎప్పుడూ ముందుంటుంది. ఆ కోవలోనే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,





మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క వంటి వారైతేనేం, వేం నరేందర్ రెడ్డి వంటి సీనియర్ నేతలంతా పార్టీ గెలుపు కోసం కష్టపడ్డారు కాబట్టే, ఇప్పుడు సరైన సీటులో ఆశీనులయ్యారనేది కాదనలేని నిజం. వారే తనకు స్ఫూర్తి ప్రదాతలని, వారి కష్టాన్ని గుర్తించిన అధిష్టానం తనలాంటి వారిని కూడా సమయమొచ్చినప్పుడు తప్పకుండా గుర్తించి బరిలో నిలుపుతుందని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ అంటే ప్రాణం..

కాంగ్రెస్ అనే పదం వినబడితే చాలూ రామకృష్ణలో ఎక్కడా లేని కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కాంగ్రెస్ కండువా భుజాన వేసుకున్నాడంటే.. ప్రజల కోసం అడుగులు పడినట్టే. కాంగ్రెస్ పార్టీ చిన్నప్పటి నుంచి తనకు, పేద ప్రజలకు ఎంతో ఇచ్చిందని అనుక్షణం చెబుతుంటారు. ఇందిరమ్మ రాజ్యమే స్వప్నంగా, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిత్యం తపించే వ్యక్తి పెరుమాండ్ల రామకృష్ణ. అట్టడుగు స్థాయిలో ఉన్న తనలాంటి వారికి కాంగ్రెస్ లో ఎంతో ప్రయోజనం చేకూరిందని, ఇల్లు, పొలం, వ్యవసాయ బావి, చదువు కోసం ఫీజు రీయింబర్స్ మెంట్, ఇలా చెప్పుకుంటూ పోతే జీవితంలోని ప్రతీ స్టేజీలో ఏదో ఒక రూపంలో హస్తం ప్రభుత్వం అందించిన ఫలాలే కనిపిస్తాయని ఆయన చెబుతుంటారు. అందుకే కాంగ్రెస్ కోసం ఏమైనా చేయడానికి వెనకాడని తీరుతో ముందుకుసాగిపోతుంటాడు. అధికారంతో పనిలేకుండా, పదవుల పట్టింపులు ఏ మాత్రం అంటించుకోకుండా నిత్యం హస్తం పార్టీ కోసం, పార్టీ ఉన్నతి కోసం జీవితాన్ని ఖర్చు చేస్తున్నారు. తను నమ్మిన పార్టీతో ప్రజలకు మరింత లబ్ధి చేకూరాలనేలా తపిస్తూ, ఇటు ప్రజలకు, అటు పార్టీ అధిష్టానికి మధ్య వారధిగా మెదులుతున్నారు. డాక్టర్‌గా ప్రజలకు ఎంతో ఉత్తమైన సర్వీస్ అందిస్తూనే, వారికి సమకూర్చాల్సిన మౌలిక వసతుల కోసం తహతహలాడుతున్నారు. అందుకే వరంగల్ ఉమ్మడి జిల్లాకే కాదు, తెలంగాణ వ్యాప్తంగా ఆయన ఎంతో సుపరిచితమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి ఆయన పేరును అధిష్టానం పరిశీలిస్తున్నదంటే ఆయన పనితీరుపై ఎంతటి నమ్మకంతో ఉందో అర్థం చేసుకోవచ్చు.

## సమస్యలపై సమరం..

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మొదటి నుంచి సమస్యలపై ధిక్కార స్వరం వినిపించే వాడు. సామాన్యుడికి అన్యాయం జరుగుతోందంటే సహించే వ్యక్తి కాదు. తను చదువుకునే రోజుల్లో ఎంతో వివక్షకు గురైనా దానిని అవరోధంగా భావించకుండా ఎదుగుదలకు మెట్లుగా వాడుకున్నారు. లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఆటంకాలు సహజమని, వాటినే పట్టుకు వేలాడితే గమ్యం చేరడం కష్టమని భావిస్తారు. అందుకే ఎన్ని సమస్యలొచ్చినా.., కించపరిచే వాళ్లు ఎంతమంది ఎదురైనా చిరునవ్వుతో దాటవేస్తూ పోరాటాన్ని మాత్రం వదలడం లేదు. తెలంగాణ తొలి ర్కార్ కొలువుదీరిన వేళ ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై గళమెత్తాడు. ప్రభుత్వం అవలంబిస్తున్న ఒంటెత్తు పోకడలను ఎండగడుతూ, కేసులకు, అరెస్టులకు భయపడకుండా రొమ్ము చూపాడు.

## గల్లీ టు ఢిల్లీ..


కాంగ్రెస్ అనే పదాన్ని నరనరాన ఎక్కించుకున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ.. ఆ పార్టీ అధికారంలో లేకున్నా.. పల్లెల్లో పర్యటించి ప్రజలకు ఓదార్పు అయ్యాడు. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో ఎన్ని ఒత్తిడులు వచ్చినా.. కేసుల పాలు చేసినా కాంగ్రెస్ జెండాను భుజాన మోశారు. గల్లీగల్లీ తిరుగుతూ.. ఎమ్మెల్యే ఎన్నికల్లో హస్తం గెలుపుకోసం శ్రమించాడు. పార్లమెంట్ ఎన్నికలు వస్తున్న తరుణంలో వరంగల్ నుంచి పోటీ చేసేందుకు సిద్ధమైన పెరుమాండ్ల.. ఒక వైపు గ్రామాల్లో తిరుగుతూనే.. మరో వైపు హైదరాబాద్, ఢిల్లీ వెళ్లి పార్టీ పెద్దలను కలిసి వస్తున్నారు. తాను పార్టీ కోసం చేసిన సేవలు, తనకు వరంగల్ లో ఉన్న పట్టు, గెలిస్తే ప్రజల కోసం చేసే తన ఫ్యూచర్ విజన్ ను వివరిస్తూ టికెట్ కేటాయించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే నుంచి మొదలు పెట్టి అందరినీ కలిసి తన బయోడెటాను అందజేశారు.

## షార్ట్ లిస్టులో పెరుమాండ్ల పేరు..

కాంగ్రెస్ షార్ట్ లిస్టులో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పేరు ఉన్నట్లు తెలుస్తోంది. డాక్టర్ గా, స్వచ్ఛంద సేవకుడిగా, కాంగ్రెస్ లీడర్‌గా, పేదల గొంతుగా అందరికీ పరిచయమే. వైద్య వృత్తి చేస్తూనే.. ఇటు పొలిటికల్‌గా ముందుకు సాగుతున్నాడు. పేదల కోసం మాట్లాడే.. కొట్లాడే నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో యాక్టివ్ పొలిటికల్ లీడర్ గా, రాష్ట్ర పెద్దల నుంచి ఢిల్లీ పెద్దల వరకు సత్సంబంధాలు ఏర్పరచుకున్నారు. ఇక సీఎం రేవంత్ రెడ్డితో ఆయనకు మంచి పరిచయమే ఉంది. ఆ పరిచయాలతోనే పెరుమాండ్ల రామకృష్ణ టికెట్ దక్కే అవకాశం ఉందనే స్పష్టమైన సంకేతాలు వెలువడుతున్నాయి.



















వరంగల్ వాయిస్ Evening Daily
మంగళవారం 27, ఫిబ్రవరి 2024
www.warangalvoice.net

# స్థిరమైన ఆర్థిక విధానమే శ్రీరామరక్ష

## జాతీయ సదస్సులో కేయూ వీసీ రమేష్



**వరంగల్ వాయిస్, కేయూ :** స్థిరమైన ఆర్థిక విధానం అమలు చేయకపోవడం వల్ల పేద దేశాలు ఆర్థికంగా ఎదగలేక పోతున్నాయని జాతీయ సదస్సులో కేయూ వీసీ రమేష్ అన్నారు. అలాగే ధనవంతమైన దేశాల వల్ల 2008లో వచ్చిన అమెరికా సంయుక్త రాష్ట్రాల వల్ల ఏర్పడిన యూఎస్ ఆర్థికమాంద్యం, ఆ తదనంతరం వచ్చిన యూరో కరెన్సీ ఆర్థిక మాంద్యం కావచ్చు ప్రపంచ దేశాలు ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందవలసిన దేశాలు ఆర్థికంగా చతికిల పడిపోయాయని కేయూ ఉపకులపతి ఆచార్య రమేష్ఛ కాకతీయ విశ్వవిద్యాలయం వ్యాపార, వాణిజ్య విభాగంలో "లివరేజింగ్ సస్టైనబుల్ ఫైనాన్స్ ఫర్ ఎకనామిక్ డెవలప్ మెంట్–ఎమర్జింగ్ చాలెంజెస్ అండ్ సొల్యూషన్స్" అనే అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును ప్రారంభించి ప్రసంగించారు. ఈ జాతీయ సెమినార్ ను నిర్వహిస్తున్నసెమినార్ డైరెక్టర్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్ ఉపన్యసిస్తూ ప్రపంచవ్యాప్తంగా వస్తున్న అనేక ఆర్థిక మాంద్యాల వల్ల పేద దేశాలు మరింత పేద దేశాలుగా ధనవంతమైన దేశాలు మరింత ధనవంతమైన దేశాలుగా మారిపోతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో నిలకడకతో కూడిన బలమైన ఆర్థిక వ్యవస్థను ఆర్థికవేత్తలు తయారు చేయాల్సిన అవసరం ఉందని, ఈ సెమినార్ ద్వారా జరిగే చర్చలో వచ్చే సారాంశం ఆర్థిక వ్యవస్థలకు ఒక దిక్సూచిగా ఉండాలని ఈ సెమినార్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కీనోట్ అడ్రస్ గా విజయ కిరణ్, గెస్ట్ ఆఫ్ ఆనర్ గా ఓయూ సీనియర్ ప్రొఫెసర్ అప్పారావు, ప్రొఫెసర్ సంజయ్ భయాని, ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి సెమినార్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ అమరవేణి, ప్రొఫెసర్ వరలక్ష్మి, ప్రొఫెసర్ నరసింహ చారి, డాక్టర్ ఎస్ సురేష్, డాక్టర్ బి నిరంజన్, డాక్టర్ రవీందర్, డాక్టర్ స్వామి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ రాజు, డాక్టర్ రమాదేవి, డాక్టర్ సునీత, డాక్టర్ సాయి శరణ్, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ పాణి, డాక్టర్ ప్రగతి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సురేష్, వీరన్న, హరిత, రవిబాబు, సోమశేఖర్, డాక్టర్ వీణ, డాక్టర్ సుమలత, రీసెర్చ్ స్కాలర్స్ రాజేందర్, హరికృష్ణ, విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు.

# త్రిపుర గవర్నర్‌ను సన్మానించిన హెూమియో డాక్టర్స్

## ఆరోగ్య దర్శిని పక్షపత్రిక సంచిక ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఓరుగల్లు సిటిజన్ ఫోరం వరంగల్ ఆధ్వర్యంలో ఆత్మీయ పౌర సన్మానం హన్మకొండలోని డి కన్వెన్షన్ హాల్ లో సోమవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని " ఓరుగల్లు హెూమియోపతి మెడికల్ అసోసియేషన్", ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెూమియోపతి ఫిజీషియన్స్ " హనుమకొండ – వరంగల్ కమిటీ శాలువాతో సత్కరించి జ్ఞాపికను ప్రధ్ధానం చేశారు. అనంతరం ఆరోగ్య దర్శిని పక్షపత్రిక తొమ్మిదో వార్షికోత్సవ సంచికను గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఐహెచ్ పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆరోగ్య దర్శిని పక్షపత్రిక ఎడిటర్ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, ఓరుగల్లు హెూమియోపతి మెడికల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్ రావు, అధ్యక్షుడు డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్. రాంబాబు, ట్రెజరర్ డాక్టర్ బాసాని శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పరికిపండ్ల అశోక్‌కు ఆత్మీయ సన్మానం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కరోనా కష్టకాలంలో ప్రముఖ హెూమియోపతి వైద్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అసాధారణ ధైర్యంతో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలు, 178 రోజుల పాటు తన బైక్ పై ప్రజా చైతన్య యాత్ర చేశారు. సుమారు 18,600కిలోమీటర్లు ప్రయాణం చేసి 2860 చోట్ల ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. తన స్వహస్తాలతో కరోనా వ్యాధిపై పనిచేసే రెసిస్టెన్స్ పవర్ ని పెంచే బూస్టార్ డోసు గా పనిచేస్తున్న అర్సనికల్బం అనే మందును ఉచితంగా సుమారు 8 లక్షల మందికి పంపిణీ చేశారు. ఈ సేవలను గుర్తించి ఇటీవల హెూమియోపతి వైద్యుల సంఘం జాతీయ సదస్సులో డాక్టర్ అశోక్ కు జాతీయ అవార్డును ప్రదానం చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ కలెక్టరేట్ లో ఇంచార్జి కలెక్టర్ డేవిడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ అశోక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు డాక్టర్ అశోక్ హెూమియోపతి వైద్యుడిగా, సైకాలజిస్ట్ గా, సామాజికవేత్తగా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ గా, శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర నాయకులుగా, గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ గా, ఆత్మహత్య నివారణ కమిటీ చైర్మన్ గా వివిధ రంగాలలో అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని వరలక్ష్మి, జిల్లా బాలిక అభివృద్ధి అధికారిని (జీసీడీఓ) విజయ కుమారి, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సీనియర్ సహాయకులు రాజు, సూపర్ వైజర్ వాహిని, సఖి సెంటర్ అధికారి శ్రావణి పాల్గొన్నారు.

# ఈవీఎంల తనిఖీ ప్రక్రియ

## స్ట్రాంగ్ రూములకు తరలింపు

## పాల్గొన్న కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 25 అదనపు ఈవీఎంలు (కంట్రోల్ యూనిట్లు)మొదటి దశ తనిఖీ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మంగళవారం నిర్వహించారు. ఈ తనిఖీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ మహేందర్ జీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్ ఇంజినీర్ల ఆధ్వర్యంలో అదనపు ఈవీఎంల తనిఖీ ప్రక్రియ కొనసాగగా వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తనిఖీ ప్రక్రియను పరిశీలించారు. తనిఖీ ప్రక్రియకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. అదనపు ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ అనంతరం మాక్ పోలింగ్ ను అధికారులు నిర్వహించారు. ఈ ప్రక్రియ అనంతరం అదనపు ఈవీఎంలను పోలీస్ భద్రత మధ్య వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూములకు తరలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏవో కుసుమ సత్యనారాయణ, ఎన్నికల విభాగం సుపరింటెండెంట్ ఏవీఎస్వీ ప్రసాదరావు, నాయబ్ తహసీల్దార్లు కొండూరి సంతోష్, జన్ను శ్యామ్, దేవులపల్లి రామకృష్ణ, ఎన్నికల సిబ్బంది అన్వేష్, రవి, తదితరులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు నేహాల్, రజినీకాంత్, మణి, లక్ష్మణ్, సునీల్, జైపాల్ రెడ్డి, వెంకట్, సయ్యద్ ఫైజుల్లా పాల్గొన్నారు.

# మేడారం జాతరలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ (వనదేవతల) జాతర నిర్వహణలో ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం చాలా వైఫల్యాలకు లోనైందని ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు విమర్శించారు. ఎవరికి వారే యమునా తీరే అయినట్టుగా కొంతమంది ఉన్నతాధికారులకు మేడారం జాతర పిక్నిక్ గా మారిందని ఎద్దేవా చేశారు. వందల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చిన భక్త జనానికి తాగునీరు, రవాణా, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, అమ్మవార్ల దర్శనం చాలా కష్టమయ్యాయి. 2022 అప్పటి ప్రభుత్వం రూ.75 కోట్లు మంజూరు చేయగా ఇప్పటి ప్రభుత్వం 110 కోట్లు మంజూరు చేసిన భక్తుల సౌకర్యాలు కల్పించకపోవడంతో అమ్మ వార్లను దర్శించుకునే వారికి నానా కష్టాలు ఎదురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. లేవు లేవు అంటూనే వేల సంఖ్యలో వీఐపీ, వీవీఐపీ పాసులు ఇవ్వడం ద్వారా ఆటోలకు, జీపులకు పెట్టుకొని రావడం జరిగిందని, దీంతో బస్సులలో వచ్చిన భక్తులకు గంటల తరబడి దర్శనానికి నిలబడి ఇబ్బందుల పాలయ్యారు. కొంతమందికి గాయాలయ్యాయి. కొంతమంది క్యూ లైన్ లో నిలబడలేక సొమ్మసిల్లి పడిపోవడం జరిగింది. కొంతమంది పోలీసు ఉన్నతాధికారులు వారి దగ్గర, దూరపు బంధువులను అమ్మవార్ల దర్శనానికి ప్రత్యేకంగా తీసుకుపోయి క్యూలైన్లలో నిలబడ్డ భక్తులను చాలా ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. జంపన్న వాగులో స్నానాలకు చాలా ఇబ్బంది ఏర్పడటం, బోరు బావుల వద్ద మంచినీటి సౌకర్యాలు సౌకర్యార్థం లేక జనం ఎగబడి తొక్కిసలాట గురై కొంతమంది భక్తులకు దెబ్బలు కూడా తాకిన సందర్భాలు చాలా ఉన్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జాతరకు వచ్చిపోయిన తర్వాత యంత్రాంగం చేతులెత్తేయడంతో ట్రాఫిక్ జామ్ అయి 12 గంటల పాటు భక్తులు నానా ఇబ్బందులకు గురయ్యారు. వచ్చే 2026 జాతరలో ఇలాంటి అవకతవకలు, లోపాలు జరగకుండా వీటిపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ అధ్యక్షుడు మాచర్ల రవీందర్, భాజపా కార్యకర్తలు, చిట్ల వేణు, రాము, సందీప్, కూరపాటి రాకేష్ పాల్గొన్నారు.

# మరో రెండు గ్యారెంటీల అమలు

## రూ.500 లకే గ్యాస్, 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్

## ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఆరు గ్యారెంటీల్లో భాగంగా మరో రెండు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం ప్రారంభించిది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలను సచివాలయం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. చేవెళ్లలో ఈ రెండు పథకాలు ప్రారంభించాలని భావించినా, ఎమ్మెల్సీ ఎన్నిక నోటిఫికేషన్ రావడంతో సచివాలయంలో మొదలుపెట్టాలని నిర్ణయించి ప్రారంభించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసిన తెల్లరేషన్ కార్డుదారులకు ఆ రెండు పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం చేవెళ్లలో జరిగిన సభలో రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. ఆరు గ్యారెంటీల పేరిట 13 పథకాలు అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంపు హామీలను ఇప్పటికే ప్రభుత్వం అమలు చేస్తోంది. గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ నేడు ప్రారంభించింది. విద్యుత్ పంపిణీ సంస్థల ద్వారా ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా పాలనలో దరఖాస్తు చేసిన తెల్లరేషన్ కార్డుదారులకు పథకాన్ని వర్తింపచేయనుంది. మీటర్ రీడింగ్‌కు వెళ్లినప్పుడు దరఖాస్తుదారుల ఆధార్, తెల్లరేషన్ కార్డులను విద్యుత్ సిబ్బంది పరిశీలించారు. అయితే కొన్నిచోట్ల ఇంకా పరిశీలన పూర్తి కాలేదు. ఎంపికైన లబ్ధిదారులకు మార్చిలో జీరో విద్యుత్ బిల్లు ఇవ్వనున్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 లక్షల మందిని ఆ పథకానికి ఎంపిక చేశారు. లబ్ధిదారులు తొలుత పూర్తి ధర చెల్లించి, గ్యాస్ సిలిండర్ పొందాలి. తర్వాత రూ.500 పోగా మిగిలిన సొమ్మును లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. అర్హుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గ్యాస్ కంపెనీలకు అందించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com